# Namasthe Telangana

Namasthe Telangana | P.N. 15 | **Hyderabad** | **16-Dec-18**

...దేశీయంగా ఓ అసెంబ్లింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే.

## సీనియర్ సిటిజన్ల అవసరాలను తీర్చే

# సీనియారిటీ.కామ్

**హైదరాబాద్, డిసెంబర్ 15:** యువత ఎక్కువగా ఉన్న మన దేశంలో అంత కన్నా ఎక్కువగా పెరుగుతున్నది సీనియర్ సిటిజన్ల జనాభా. దేశ జనాభా సగటున ఏటా రెండు శాతం పెరుగుతుండగా, సీనియర్ సిటిజన్ల జనాభా నాలుగు శాతం పెరుగుతున్నట్టు వివిధ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. సీనియర్ సిటిజన్లకు అవసరమైన నిత్యావసరాలు మిగతావారికి భిన్నంగా ఉంటాయి. సరిగ్గా ఇదే అంశాన్ని గుర్తించిన ఆయుష్ అగర్వాల్ వెంటనే స్టార్టప్ ఐడియాను ఆర్‌పీజీ గ్రూపు ముందుంచారు. వినూత్నంగా ఉన్న ఈ ఐడియాను తక్షణమే అమలు చేయడానికి నిధులను అందించి ప్రోత్సహించింది ఆర్‌పీజీ గ్రూపు. అలా వెలుగులోకి వచ్చిందే సీనియారిటీ.కామ్. వృద్ధులకు కావాల్సిన బీపీ మానిటరింగ్, గ్లూకో మీటర్, నెక్ బెల్ట్స్, ఫుట్ వార్మర్‌లతో పాటు లైఫ్‌స్టైల్ వస్తువులను కూడా ఒకే వేదికగా అందించడమే సీనియారిటీ.కామ్ లక్ష్యమని ఆయుష్ తెలిపారు. రెండు ఆఫ్‌లైన్ స్టోర్స్‌ను పుణె, కోయంబత్తూర్‌లలో ఏర్పాటు చేయగా, వచ్చే ఏడాది చివరినాటికి మరికొన్ని స్టోర్స్‌ను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయనున్నట్టు ఆయన చెప్పారు. కాగా, హాస్పిటల్స్, మాల్స్ వంటి పబ్లిక్ ప్రదేశాల్లో కూడా కియోస్క్‌లాంటి స్టోర్స్‌ను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో 5,000లకుపైగా ఉత్పత్తులను 20,000లకుపైగా పిన్‌కోడ్ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నామన్నారు. దీనికి వివిధ లాజిస్టిక్స్ భాగస్వాములతో ఒప్పందాలను కుదుర్చుకున్నామని తెలిపారు. ప్రస్తుతం రోజుకి 1,200లకుపైగా ఆన్‌లైన్ ఆర్డర్లను డెలివరీ చేస్తున్నట్టు చెప్పారు.

## కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా చైర్మన్‌గా మునిశేఖర్